ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 183 | గురువారం 2 ఏప్రిల్ 2026 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుంచి 8.30 వరకు
సా.4 గం.నుంచి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుంచి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు



## ఆంధ్రుల ఆత్మ గౌరవమే అమరావతి

### రాజధానిపై ఉన్న సందిగ్ధతకు పడిన తెర...స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయి... సిఎం

**అమరావతి (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

లోక్‌సభలో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు తెరపడిందన్నారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయని సోషల్ మీడియా ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని సీఎం అన్నారు. ఈరోజు లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. గత పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయి, అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని సీఎం పేర్కొన్నారు. రైతుల త్యాగానికి, ప్రజల ఆకాంక్షలకు దక్కిన గౌరవం ఇదన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఓ కీలక మైలురాయన్నారు. అమరావతి ఇక అజేయం.. అజరామరం అని అన్నారు సీఎం. రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో నిలుపుతామని స్పష్టం చేశారు. సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి, హోం మంత్రి అమిత్ షాకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. లోక్‌సభలో బిల్లుకు మద్దతు పలికిన అన్ని పార్టీలకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## అమరావతి ఇక ప్రజారాజధాని

- ఒక ఇంచి కూడా కదలించలేరు..
- వింజమూరు పర్యటనలో సిఎం చంద్రబాబు..




**నెల్లూరు (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

అమరావతి ఏకైక ప్రజా రాజధాని అని... ఇక ఇంచు కూడా ఎవ్వరూ కదిలించలేరని స్పష్టం చేశారు. సిఎం వింజమూరులో సిఎం పర్యటించారు. వింజమూరులో నిర్వహించిన పేదల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరుగుతోందని... ఆమోదం పొంది గురువారంరాజ్యసభకు వెళుతుందని సీఎం తెలిపారు. ఒకటో తేదీ వస్తే పేదలే గుర్తొస్తారని.. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఫించన్లు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 63 లక్షల మందికి ఫించన్లు ఇస్తున్నామన్నారు. ఫించన్లను మొక్కుబడిగా ఇవ్వడం 2లో

## అమరావతి పేరిట కూటమి

# భారీ అవినీతి

- అమరావతి దేశంలోనే అతిపెద్ద స్కామ్ కేంద్రం...
- రాజధాని పనుల్లో ఎక్కడ చూసినా అవినీతి..
- డిజైన్లు, ఫ్లైఓవర్ల పేరుతో వందల కోట్ల దోపిడీ..
- టెండర్లలో గూడుపుఠాణీ, మాఫియా తరహా వ్యవహారాలు..
- లక్ష ఎకరాల అమరావతికి లక్షల కోట్ల ఖర్చా..
- సంక్షేమ పథకాలు ఆగిపోవడానికి రాజధాని ఖర్చులే కారణం..
- రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు..
- అసెంబ్లీ తీర్మానం ప్రజలను మభ్యపెట్టేందుకే..
- అమరావతిపై వాస్తవాలు ప్రజలకు తెలపాలి...
- రాజధానిపేరిట ప్రజలపై ఆర్థిక భారం..
- మాజీ సిఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి..



**తాడేపల్లి (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అమరావతి రాజధాని పేరుతో జరుగుతున్న అవినీతిపై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ పార్టీ అమరావతితో సహా ఏ ప్రాంతానికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేస్తూ, దేశంలోనే అతిపెద్ద స్కామ్‌కు అమరావతి కేంద్రంగా మారిందని వ్యాఖ్యానించారు. భావోద్వేగాలను రెచ్చగొట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడమే లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని విమర్శించారు.రాజధాని నిర్మాణంలో ఎక్కడ చూసినా అవినీతి కనిపిస్తోందని, అసెంబ్లీ, హైకోర్టు భవనాల నిర్మాణం నుంచి రోడ్లు, మురుగునీటి కాల్వలు, సీవరేజీ ప్లాంట్లు, వరద మళ్లింపు పనులు వరకు ప్రతిచోటా భారీ ఖర్చులు చూపిస్తూ దోపిడీ జరుగుతోందన్నారు. కేవలం డిజైన్లకే వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుండటం, ఫ్లైఓవర్ల నిర్మాణానికి కిలోమీటరుకు అసాధారణ స్థాయిలో నిధులు కేటాయించడం ప్రజలపై భారం మోపే చర్యలేనని తెలిపారు. గతంలో తాము నిర్మించిన ప్రాజెక్టులతో పోలిస్తే ప్రస్తుత ఖర్చులు అనేక రెట్లు ఎక్కువగా ఉన్నాయని వివరించారు.అమరావతిలో టెండర్ల వ్యవహారం మాఫియా తరహాలో సాగుతోందని, రేట్లు పెంచి టెండర్లను ఒకే వర్గానికి కట్టబెట్టే విధంగా గూడుపుఠాణీ జరిగిందని ఆరోపించారు. భూములు ఉచితంగా ఇవ్వడం, ఇసుక, కరెంటు ఛార్జీల్లో రాయితీలు, పన్ను మినహాయింపులు 2లో

## యుద్ధం ముగింపుకు

# సిద్ధమే

### షరతులు వర్తిస్తాయన్న ఇరాన్



**టెహ్రాన్ (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

అమెరికా- ఇజ్రాయెల్‌తో కొనసాగుతోన్న యుద్ధాన్ని ముగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ పేర్కొన్నారు. అయితే, తమకు కొన్ని బలమైన హామీలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. యుద్ధం ముగించాలంటే 2లో

## ప్రపంచానికి ఒరాకిల్ భారీ

# కుదుపు

### 30వేల మంది టెక్కీల తొలగింపు

### అందులో 12వేమంది భారతీయులే




**న్యూయార్క్ (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

అమెరికా టెక్ దిగ్గజం ఒరాకిల్ మంగళవారం ఒక్కసారిగా భారీ లేఆఫ్స్‌కు శ్రీకారం చుట్టింది. ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 1.62 లక్షల మంది సిబ్బందిలో 18 శాతం, అంటే దాదాపు 30,000 మందిని తొలగించినట్లు సమాచారం. వీరిలో ఏకంగా 12,000 మంది భారతదేశానికి చెందిన ఉద్యోగులే కావడం గమనార్హం. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 6 గంటలకు వేలాది మంది ఉద్యోగులకు ఒకేసారి లేఆఫ్ 2లో

# చేనేత రంగానికి ఊతం

### ఉచిత విద్యుత్‌తో తీరనున్న కష్టాలు... ఎక్స్‌లో పవన్ కళ్యాణ్



**అమరావతి(తెలుగోడు), ఏప్రిల్ 1 :**

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా చిన్న చేనేత కుటుంబాలకు ఉపశమనం కలిగించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి అమలులోకి వచ్చిన ఉచిత విద్యుత్ పథకం చేనేత రంగానికి బలాన్నిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93 వేల చేనేత మగ్గాలు, 11,488 పవర్ లూమ్ యూనిట్లు ఈ పథకం 2లో



# వైసీపీ వాకౌట్

- అమరావతికి అనకూలం అంటూనే అభ్యంతరాలు..
- రైతులహామీలు, నిధులపై ప్రశ్నలు...

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుపై దేశ రాజధానిలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కేంద్రం ఈ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా, లోక్‌సభలో దీనిపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చకు రెండు గంటల సమయం కేటాయించారు. బిల్లుకు కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు మద్దతు ప్రకటించగా, వైసీపీ తమ వైఖరిని స్పష్టం చేసింది.అమరావతికి తాము వ్యతిరేకం కాదని వైసీపీ పేర్కొంటూనే, బిల్లులో ఉన్న అంశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పార్టీ లోక్‌సభ పక్ష నేత మిథున్ రెడ్డి మాట్లాడారు. అమరావతిలో భూములు సమీకరించిన సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని ప్రశ్నించారు. భూములకు బదులుగా ప్లాట్లు ఇస్తామని చెప్పినప్పటికీ, ఇప్పటి వరకు వాటి పంపిణీ జరగలేదని పేర్కొన్నారు.అమరావతిలో ఇప్పటికే ఎంత ఖర్చు చేశారో, ఇంకా ఎంత అవసరమో, ఆ నిధులను ఎక్కడి నుంచి సమీకరిస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు కేవలం రూ. 5 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, ప్రాజెక్టు పూర్తి అవ్వడానికి సమయం, వ్యయం రెండింటిపైనా అనిశ్చితి ఉందని 2లో

## శివధనుర్భంగాలంకారంలో

# శ్రీ కోదండరాముడు



**ఒంటిమిట్ట (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం ఉదయం శివధనుర్భంగాలంకారంలో శ్రీ కోదండ రాములవారి రాజసం భక్తులకు కనువిందు చేసింది. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి (మిగతా 2లో)

## అమరావతికి లోక్‌సభలో

# ఆమోదం

- సభలో మెజారిటీ పార్టీల మద్దతుతో బిల్లుకు ఆమోదం..
- ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిందన్న మంత్రి లోకేశ్...



**అమరావతి(తెలుగోడు), ఏప్రిల్ 1 :**

రాజధాని అమరావతి ప్రాంతంలో ఆనందోత్సాహాలు అంబరాన్ని అంటుతున్నాయి. అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అంటూ లోక్‌సభ ఆమోదం తెలపడంతో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు ప్రారంభమయ్యాయి. సభలో వైసీపీ మినహా మిగతా అన్ని పార్టీలు అమరావతికే మద్దతు ఇవ్వడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ ఇది ఐదు కోట్ల ఆంధ్రుల గర్వదినమని పేర్కొన్నారు. దేశ పార్లమెంట్ వేదికగా అమరావతికి చట్టబద్ధత లభించడం చారిత్రాత్మకమని తెలిపారు. ఒకే రాష్ట్రం--ఒకే రాజధాని నినాదంతో అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానానికి ఇది బలమైన మద్దతుగా నిలిచిందన్నారు. అమరావతి విజయం రాష్ట్ర ప్రజల విజయం అని, రైతుల త్యాగాలకు లభించిన దైవ ఆశీస్సులని లోకేశ్ అభిప్రాయపడ్డారు. శాంతియుత పోరాటానికి దక్కిన ఫలితమిదని, కోట్లాది ప్రజల ఆకాంక్షను 2లో

## అస్సాంలో మళ్లీ మాదే

# అధికారం



- హ్యాట్రిక్ విజయాన్ని సాధించితీరుతాం..
- అభివృద్ధికే ప్రజల మద్దతు .. మోదీ..

**గుహవాటి (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

అస్సాంలో గత పదేళ్లుగా గణనీయమైన అభివృద్ధి జరిగిందని, మరోసారి ప్రజలు అధికారానికి ఆశీర్వదిస్తారనే నమ్మకం ఉందని నరేంద్ర మోదీ అన్నారు. గోగముఖ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో కనిపిస్తున్న ఉత్సాహం అభివృద్ధి, స్థిరత్వానికే మద్దతు ఇస్తోందని పేర్కొన్నారు. ఈసారి ఎన్నికలు వికసిత్ భారత్ నిర్మాణానికి కీలకమని చెప్పారు.అస్సాంలో తమ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించి మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి వరుసగా మూడోసారి పరాజయం తప్పదని, ఆ పార్టీ నాయకత్వంపై కూడా విమర్శలు చేశారు.ఎన్నికల హామీలను ప్రస్తావిస్తూ పేదల కోసం గృహ పథకాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఇల్లు రాని ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 2లో

## రష్యాలో కుప్పకూలిన

# సైనిక విమానం

### 29మంది దుర్మరణం చెందినట్లు ధృవీకరణ



**మాస్కో (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

క్రిమియాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. రష్యాకు చెందిన సైనిక విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 29 మంది దుర్మరణం చెందారు. ఆంటోనోవ్- 26 మోడల్‌కు చెందిన విమానం స్థానిక కాలమాన ప్రకారం మంగళవారం సాయంత్రం 6 గంటలకు క్రిమియా ద్వీపకల్పం మీదుగా వెళ్తోంది. అదే సమయంలో ఆ విమానానికి 2లో



తహసిల్దార్ ప్రతాపరెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు బాలు

## గ్యాస్ సమస్యలపై ప్రజలకు న్యాయం చేయండి

**తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం.**

**యాడికి (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

ఇరాన్ యుద్ధం పేరుతో యాడికి మండలంలో గ్యాస్ సమస్య తీవ్రమైందిజ ప్రజల ఇక్కట్లను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం చేయాలని బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రతాప్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాతకుట్ల బాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు వినత పత్రం అందించారు. గత 20 రోజులుగా వంట గ్యాస్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎక్కడో యుద్ధం జరుగుతుంటే దోపిడీ ఇక్కడ చేసుకుంటున్నారన్నారు. గతంలో గ్యాస్ బుక్ చేసిన తర్వాత రెండు మూడు రోజుల్లో ఇంటికి వచ్చేదని, ఇప్పుడు వారం పది రోజులైనా రావడం లేదు. కానీ వచ్చిన గ్యాస్ సజావుగా అందరికీ అందిస్తే కొంత ఊరట లభిస్తుందన్నారు. వచ్చిన గ్యాస్‌ను బయట హోటల్ వాళ్లకి రెండు నుంచి మూడు వేలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. మరికొన్ని ఫోన్లు ద్వారా బయటికి పంపిస్తున్నారన్నారు. పోలీస్ వారు దగ్గరుండి వరుస పద్ధతిలో అందరికీ గ్యాసు దక్కేలా చూడాలని కోరారు. భారత్ గ్యాస్ గుత్తి నుంచి వస్తుంది డెలివరీ చార్జీలు సిలిండర్‌కి రూ, 30 పాయలు అదనంగా తీసుకుంటున్నారని, అయితే ఇంటి వద్ద కాకుండా ఒకే చోట ఉండి పంపిణీ చేస్తున్నారన్నారు. దీనివల్ల అదనపు భారం పడుతోందని, భారత్ గ్యాస్ ఇంటి దగ్గరికి పోయేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాతకుట్ల బాలు, మండల అధికార ప్రతినిధి చిటికల చిరంజీవి.మస్తాన్, తిరుపాలు.నారాయణ తదితరులు పాల్గొన్నారు.



వైసీపీ మద్దతుతో గెలిచిన సర్పంచ్‌లను సన్మానిస్తున్న వైసీపీ నాయకులు

## సర్పంచులకు సన్మాన కార్యక్రమం

**వైసీపీ నాయకులు..**

**యాడికి (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

యాడికి మండలంలో వైసిపిమద్దతుతో గెలిచిన సర్పంచులకు నేడు గురువారంతో పదవి బాధ్యతలు ముగియడంతో 8 మంది వైసీపీ మద్దతుతో గెలిచిన వారిలో యాడికి సర్పంచ్ రాకపోవడంతో ఏడు మందికి సన్మాన కార్యక్రమం యాడికి మండలం వైసిపి నాయకులు బాల రమేష్ బాబు. మాజీ జెడ్పిటిసి వెంకట్రామిరెడ్డి. నగరూరు బ్రహ్మానందరెడ్డి శాలవా పూల మాలతో సత్కరించారు. బుధవారం యాడికి మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్సీపి మద్దతుతో సర్పంచ్ గా గెలుపొందిన నగరూరు గ్రామ సర్పంచ్ రుక్మానందరెడ్డి. రాయల చెరువు గ్రామపంచాయతీ సర్పంచ్ తలారి అరుణ. తూట్రాళ్లపల్లి గ్రామ సర్పంచ్ మండల కన్వీనర్ సంజీవ రాయుడు. చిక్కేపల్లి సర్పంచ్ నాగలక్ష్మమ్మ. వేమలపాడు సర్పంచ్ ఓంకారమ్మ. లక్ష్మం పల్లి సర్పంచ్ పద్మనాభరెడ్డి. గుడిపాడు సర్పంచ్ సావిత్రి లకు వైసీపీ కార్యాలయంలో నాయకులు బాల రమేష్ బాబు. వెన్నపూస వెంకట్రాంరెడ్డి నగరూరు బ్రహ్మానందరెడ్డి లు శాలువాతో పూల మాల తో సన్మాన కార్యక్రమం నిర్వహించి నేటితో సర్పంచ్ పదవి కాలం పూర్తి కావడంతో అక్బర్ కారకం చేరపడుతున్నామని వారు తెలిపారు తిరిగి పార్టీ కోసం కృషి చేయాలని వారు తెలిపారు. మధ్యాహ్నం భోజన సౌకర్యాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర రెడ్డి. చలపతి రెడ్డి. అశోక్ రెడ్డి. తలారి నాగేష్. వెంకట్రామిరెడ్డి. రాముడు. రంగా. సాంబశివుడు. తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సర్పంచులతో వైసిపి నాయకులు

### గుంటూరు కలెక్టర్ బాధ్యతల స్వీకారం



**గుంటూరు (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

గుంటూరు జిల్లా నూతన కలెక్టర్‌గా సి.యం. సాయి కాంత్ వర్మ బాధ్యతలు స్వీకరించారు. 2015 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన జిల్లా సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో మెరుగైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

## పెద్దల గొంతులు తడుస్తాయే కానీ పేదల పెదవులు తడవవు!

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమలో ప్రవహిస్తున్న తుంగభద్ర,కృష్ణా నదులపై ప్రాజెక్టులను నిర్మించకుండా రాయలసీమ ప్రజలకు సాగు, తాగునీరు అందకుండా అనాదిగా



వృదాగా సముద్రం పాలు చేస్తున్నాయి. ప్రపంచంలో ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని వేల టిఎమ్‌సిల నీరు వృదాగా సముద్రం పాలు కావడం లేదని ప్రపంచ వాటర్ కంట్రోల్ బోర్డు నివేదిక తెలియజేసింది. పదవులు వస్తే వారి గొంతులు తడుపుకొని,ప్రజల పెదవులు ఎండ పెట్టడం ఇక్కడి రాజకీయ నాయకులకు ఆనవాయితీ.

రాయలసీమలో భూగర్భ జలాలు పెరిగి సాగు, తాగునీరు అందరికీ అందాలంటే తుంగభద్ర,కృష్ణా పెన్నా నదులపై ప్రాజెక్టులను నిర్మించాలన్నది కామన్ సెన్స్. అలాంటి పనులు చేయక పోగా 60సంవత్సరాల నుండి రాయలసీమలో స్వచ్ఛందంగా భూగర్భ జలాలు పెరగడానికి నిర్దిష్టమైన ప్రణాళికలతో పని చేస్తున్న ఆర్ డి టి సంస్థకు విదేశీ నిధులు రాకుండా చేయడానికి,ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరించకుండా ఈ ప్రాంతం వదలి పోయే చర్యలకు పూనుకొని,అమ్మ పెట్టదు అడుక్కు తిన్నివ్వదు అన్నట్లు ఈ ప్రాంతాన్ని అధోగతి పాలు చేస్తున్నారు. ఇక్కడ విభజన హామీలు అమలు కావు,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేయదు.స్వచ్ఛంద సంస్థలను చేయనివ్వరు.అభివృద్ధినంతా అభివృద్ధి చెందిన అమరావతి ప్రాంతానికే తరలిస్తూ,ఈ ప్రాంతాన్ని మరింత దుర్భిక్ష ప్రాంతంగా మార్చేస్తున్నారు. ఇక్కడ నాయకుల అవసరాలు తీర్చే ఏ పనైనా వెంటనే జరిగిపోతుంది, రాజకీయ నాయకులకు లాభాలను తెచ్చిపెట్టే అమరావతి రాజధాని కోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు జరిపి తీర్మానం చేస్తారు,కానీ ప్రపంచ దేశాలలో ఉన్న దాతలను నుండి ధనం సమీకరించి మన ప్రాంతంలో ఉన్న నిరుపేదల కనీస అవసరాలు తీర్చేందుకు నిస్వార్థ సేవలు చేస్తున్న ఆర్ డి టి లాంటి సంస్థకు మాత్రం ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ కోసం అసెంబ్లీ తీర్మానం చేయరు.

సహజ సిద్ధంగా కావలసిన ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ,ఆగిపోవడం వల్ల సంవత్సరకాలం సేవలు ఆగిపోయి,పేదలు నానా అవస్థలు పడి,తిరుగుబాటు చేసిన కారణంగా,సంవత్సరం తర్వాత పునరుద్ధరణ చేసి,ఏదో ఘనకార్యం చేసినట్లు చెప్పుకోవడమే ఈ ప్రభుత్వం గొప్పతనం.అందుకే రాయలసీమ వెనుకబాటు తనం.

**– కె.వి రమణ, రాజకీయ విశ్లేషకులు, అనంతపురం.**

## ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ..

**పామిడి (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపడుతోందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పొగురూరులో బుధవారం టిడిపి నాయకులు సచివాలయ ఉద్యోగులతో కలిసి గుమ్మనూరు ఈశ్వర్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



గుమ్మనూరు ఈశ్వర్‌ను సన్మానిస్తున్న టిడిపి శ్రేణులు



వృద్ధురాలికి పెన్షన్ పంపిణీ చేస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

అవుతుందని తెలిపారు. సామాజిక భద్రతే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజాసంక్షేమం అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అద్భుతమైన పాలన అందిస్తున్నారని వెల్లడించారు. అంతకుముందు టిడిపి శ్రేణులు ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కు ఘనస్వాగతం పలికి సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ తేజోష్ణ, టిడిపి నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, కత్రిమల ప్రభాకరచౌదరీ, జింకల సంజీవకుమార్, మహమ్మద్ రఫీ, కొట్టం మాలిక్, మారుతీ వరప్రసాద్ రెడ్డి, కరూరు శివశంకర్, దాసరి నిరంజన్, రామలింగారెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాడికి మండల సాధారణ సర్వ సభ్య సమావేశం

### సర్పంచులకు చివరి సమావేశం ..

**యాడికి (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనంలో బుధవారం సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బొంబాయి ఉమాదేవి. ఎంపీడీవో వీర రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా శాఖ అధికారులు గత మూడు నెలల నుండి జరిగిన అభివృద్ధి పనులు జరగబోయే పనులపై వివరించారు. ఈ సమావేశంలో తాగునీటి పరిశు ద్ధం. పశువు పోషణ. వ్యవసాయం. గ్రామీణ ఉపాధి హామీ పథకం. స్త్రీ శిశు సంక్షేమ, వెలుగు, విద్యుత్. వైద్యం ఆరోగ్యం, డబ్ల్యూ ఎస్ పనులు. గృహ నిర్మాణం. హార్టికల్చర్, విద్య తదితర అధికారులు వివరించారు. అయితే ఉపాధి హామీ పథకం కింద పనులు చేసే వారికి బిల్లులో రాకపోయినా పనులకు పోకుండా వారికి బిల్లులు పడుతున్నాయని ఉపాధి కూలీలకు 120 రోజులు పని దినం కలిగిస్తే కనీసం 60 రోజులు కూడా ఉపాధి పనులు కలిగించలేదని రైతుల వ్యవసాయ సమయం లో కరువు పని పెట్టి పనులు లేని సమయంలో పనులు పెట్టకపోవడం దారుణమని ఏపీఓకు ఎంపీటీసీ నిలదీశారు. అలాగే అంగన్వాడి భవనాలు నిర్మాణంలో నిలిచిపోయిన వాటి గురించి ఎందుకు పట్టించుకోలేదని ఎంపీటీసీ నాగరాజు అధికారులకు తెలిపారు. వీరారెడ్డి పల్లి గ్రామంలో నీటి ట్యాంకు శుభ్రం చేయడానికి పైకి ఎక్కే సమయంలో విద్యుత్ తీగలు తగులుతాయని ప్రతిసారి ట్యాంక్ శుభ్రం చేయడానికి విద్యుత్ శాఖ అధికారులతో విద్యుత్తును ఆపుచేసి ట్యాంక్ శుభ్రం చేస్తున్నామని ఎవరైనా ప్రమాదవశాత్తు ట్యాంక్ ఎక్కితే ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని విద్యుత్ శాఖ అధికారులు వెంటనే విద్యుత్ లైన్లు మార్చాలని డిప్యూటీ ఎంపీటీవో శశికళ విద్యుత్ అధికారులకు తెలిపారు. డాక్టర్ పరమేష్ మాట్లాడుతూ వేసవిలో ఎండలు విపరీతంగా ఉన్నాయని ప్రజలు ఎండలో తిరగరాదని ఓ ఆర్ ఎక్స్ నీళ్లు తాగాలని ఫ్రిజ్జులో వాటర్ తాగరాకుదని కుండలోని నీళ్లు తాగాలని తదితర సూచనలు ఇచ్చారు యాడికి లాలప్ప కాలనీలో బోరుబావిలోని మోటారు ఇప్పి పది రోజులవుతున్న మోటారు



సమావేశంలో ఉపాధి పనులపై ఏపీఓకు వివరిస్తున్న ఎంపీటీసీ వెంకట్రాముడు

వెయ్యలేదని ఎంపీటీసీ వెంకట్రాముడు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళగా వెంటనే బరబత్తులు చేస్తామని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దేవకుమార్ తెలిపారు

ఎంపీడీవో వీర రాజు మాట్లాడుతూ బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ నివారణకు చర్యలు తీసుకోవాలని పిల్లలు చదువుకుంటే ఈ సంవత్సరాదని ఇళ్ల వద్ద ఉన్న పిల్లలకు బడిలో చేర్పించాలని వారు వివరించారు. అలాగే ఎంపీటీసీలకు. జడ్పిటిసికి దాదాపు రెండున్నర సంవత్సరం నుండి గౌరవ వేతనం కూడా ఇవ్వడం లేదని ఎంపీటీసీ సభ్యులు అధికారులకు తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొంబాయి ఉమాదేవి. ఎంపీడీవో వీర రాజు . డిప్యూటీ ఎంపీటీవో శశికళ. హౌసింగ్ ఏఈ లోకేష్ కుమార్. ఎంఈఓ కాశప్ప, వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా. అంగన్వాడి సూపర్వైజర్ విజయ కుమారి. శంషాద్ బేగం. పశు వైద్యాధికారి విజయలక్ష్మి. ఆర్టికల్చర్ అధికారి ఉమాదేవి. విద్యుత్ శాఖ అధికారి విజయుడు పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్. వెంకట రాజు పాటు ఆయా శాఖ అధికారు. సచివాలయ కార్యదర్శులు పంచాయితీ కార్యదర్శులు.ఎంపీటీసీలు వెంకట నాయుడు. అవుకు నాగరాజు. రామ్మోహన్. చిన్న వెంకట్రాముడు. రాగుల పార్వతి. నాగమణి. విజయ్ గౌరీ. కో ఆప్షన్ నెంబర్ షేక్షావలి. సర్పంచులు సంజీవ రాయుడు. నాగలక్ష్మమ్మ. సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో వీరరాజు. వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా. హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

### పార్టీ కార్యాలయం ప్రారంభంలో పాల్గొన్న మండల టీడీపి నాయకులు

**రోళ్ల (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

శ్రీ సత్యసాయి పుట్టపర్తి లో బుధవారం అట్టహాసంగా ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి మండల టీడీపి నాయకులు తరలివెళ్లారు. పార్టీ కార్యాలయం ప్రారంబానికి రెవిన్యూ మంత్రి అనగాని



మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో మండల నాయకులు



ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని సన్మానించిన మండల నాయకులు

సత్యప్రసాద్ తోపాటు మంత్రి సవితమ్మ, జిల్లా అధ్యక్షులు ఎం ఎస్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమప్ప, జిల్లా లోని ఎమ్మెల్యే లు పాల్గొని పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండలం నుంచి మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్ వీఎం పాండురంగప్ప, కన్వీనర్ జి కె ఈరన్న సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ భరత్, తదితరులు పాల్గొన్నారు.


## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి జయంతి ఉత్సవాలు

**యాడికి (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

యాడికి మండలంలోని రాయలచెరువు యాడికి తదితర గ్రామాలలో అయ్యప్ప స్వామి భక్తులు స్వామివారి జయంతి ఉత్సవాలను అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాయలచెరువులోని అయ్యప్ప స్వామి ఆలయం నందు అర్చకులు



రాయలచెరువు అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక హోమాలు పూజలు నిర్వహిస్తున్న భక్తులు



రాయలచెరువు అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక హోమాలు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు హోమ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తుల ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం అయ్యప్ప స్వామి జీవిత చరిత్ర గురించి అర్చకులు భక్తులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారుల విశిష్టతను గురించి , మాలను ధరిస్తే కలుగు వివిధ ప్రయోజనాల గురించి వివరించారు అనంతరం అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తమండలి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



బెస్త సేవా సంఘం జిల్లా నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

## బెస్త సంఘం నాయకులకు సన్మానం

**అనంతపురం రూరల్ (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

కణేకల్ మండలం పూలచెర్ల గ్రామంలో బెస్త సంఘం నాయకుల ఆధ్వర్యంలో గ్రామ జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కేవీ రమణ,ఉపాధ్యక్షులు గంగప్ప, ట్రెజరర్ నాగేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, సింగనమల నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి, ఉరవకొండ నియోజకవర్గం కార్యదర్శి ఎర్రిస్వామి, రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షుడు కే శ్రీనివాసులు, జిల్లా నాయకులు వెంకీ, విడపనకల్లు ఎర్రిస్వామి, స్థానిక నాయకులు నరేష్, మహేష్,కమలమ్మ,గోవిందు తదితరులు పాల్గొన్నారు.



భోజనాలు చేస్తున్న బెస్త సేవా సంఘం జిల్లా నాయకులు

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో రెండవ బహుమతి సాధించిన గుత్తి రైల్వే ఉద్యోగి కృష్ణ

**గుత్తి (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని వృత్తి డీజిల్ షెడ్ లో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పనిచేయుచున్న కెఎస్ కృష్ణ ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో రెండవ బహుమతి సాధించి గుత్తి రైల్వే కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇమడింప చేశారు. గత నెల 30-03-2026 మరియు 31-03-2026 లలో గుంటూరు లోని నాగార్జున యూనివర్సిటీ నందు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గుత్తి రైల్వే ఉద్యోగి కె. ఎస్. కృష్ణ 4ఇ100 మీటర్ల రిలే పరుగు పందెం లో రెండవ స్థానం లో నిలిచి సిల్వర్ మెడల్ సాధించారు. ఈయన ప్రతిభ పట్ల రైల్వే అధికారులు మరియు సహోద్యోగులు మరియు మిత్రులు హర్షం వ్యక్త పరుస్తూ అభినందనలు తెలిపారు.





లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## తాడిపత్రిలో ఘనంగా పెన్షన్ పండుగ

**శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి..**

**తాడిపత్రి (తెలుగోడు), ఏప్రిల్ 1 :**

తాడిపత్రి పట్టణంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. స్థానిక పప్పూరు రోడ్డులోని ఆంజనేయ స్వామి మన్యంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన పేదల దాకా చేరడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు వంటి బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పెన్షన్ పథకం వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తోందన్నారు. ప్రతి నెలా సమయానికి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపిస్తూ, ప్రజల్లో ఆనందాన్ని నింపింది. సంక్షేమ పథకాల ద్వారా సామాన్య ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలిస్తున్నాయనే భావన వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు బత్తలపల్లిలో మంచినీటి ఎద్దడిపై సమీక్ష

**ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలి.. ఎంపీడీఓ నరసింహనాయుడు ..**

**బత్తలపల్లి (తెలుగోడు), ఏప్రిల్ 1:** వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో ఎదురవుతున్న మంచినీటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నరసింహనాయుడు తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జ్యోతి ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మండలంలోని స్వర్ణ గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించనున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమానికి ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ సుధా, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.



రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగిస్తున్న దృశ్యం

## రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్ల తొలగింపు

**అమరాపురం (తెలుగోడు), ఏప్రిల్ 1:** మండల పరిధిలో వీరాపురం గ్రామం నుండి వలస గేట్ వరకు 1.6 కిలోమీటర్, వీరాపురం గేటు నుండి వీరాపురం గ్రామం వరకు కిలోమీటర్ ఇరువైపుల కంప చెట్లను జె.సి.బి. సహాయంతో తొలగించారు. మట్టి దిబ్బలను చదువు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యోగానంద్, తెలుగుదేశం నాయకులు మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, తాలూకా ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు బీ.టీ. చెన్నప్ప, డీలర్ రమేష్, ఐ. టి. డి. పి. మండల కన్వీనర్ భరత్, జడ్పీహెచ్ఎస్ పాఠశాల చైర్మన్ దేవరాజు, మాజీ డీలర్ రఘు తదితరులు పాల్గొన్నారు.



చిన్న కొండప్ప మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**బత్తలపల్లి (తెలుగోడు), ఏప్రిల్ 1:** అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందారు.మండల పరిధిలోని సంజీవపురం సమీపంలో శ్రీకాటికోటేశ్వర క్షేత్రం ప్రవేశ ద్వారం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి..ధర్మవరం పట్టణంలోని గాండ్లవీధికి చెందిన బలిజ చింతా చిన్న కొండప్ప (36) పట్టుచీర సిల్క్ హౌస్‌లో గుమస్తాగా పనిచేస్తున్నారు. పని నిమిత్తం అనంతపురం వెళ్లిన ఆయన తిరుగు ప్రయాణంలో ద్విచక్రవాహనంపై ధర్మవరం వస్తుండగా సంజీవపురం వద్దకు రాగానే వాహనం అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న ఆర్చ్‌ను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో చిన్న కొండప్ప తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు.సమాచారం అందుకున్న బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతునికి భార్య గీతాంజలి ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## పెన్షన్లు పంపిణీ

**రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్ వివిఎం పాండురంగప్ప**

**రొళ్ల (తెలుగోడు), ఏప్రిల్ 1:** ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో భగంగా సత్యసాయి జిల్లా అద్యక్షులు టిటిడి బోర్డు సభ్యుడు మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు ,మాజి శాసన మండలి సబ్యులు గుండుమాల తిప్పేస్వామి ఆదేశాల మేరకు రాష్ట్ర కుంచిటిగా వక్కలిగ సాధికర సమితి కన్వీనియర్ వివిఎం పాండురంగప్ప సచివాలయం సిబ్బందితో కలిసి రోళ్ల మండలం హులికుంట పంచాయితీ వన్నారనపల్లి గ్రామంలో హరిజన వాడలో లబ్దిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు.



లబ్దిదారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వివిఎం పాండురంగప్ప

**కిసాన్ మోర్చా కౌలు రైతు రాష్ట్ర కో-కన్వీనర్‌గా**

# డాక్టర్ హనుమంత్ రెడ్డి నియామకం

**నల్లమాడ (తెలుగోడు), ఏప్రిల్ 1:** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చాలో డాక్టర్ హనుమంత్ రెడ్డి ఎదుగుదల మరో కీలక దశలోకి ప్రవేశించింది. తాజాగా ఆయనను కౌలు రైతు కో-కన్వీనర్‌గా రాష్ట్ర స్థాయి పదవికి నియమించడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నియామకం ఆయన సామర్థ్యానికి, రైతు సమస్యలపై ఉన్న పట్టుదలకు గుర్తింపుగా పార్టీ నాయకులు భావిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు చేపట్టడం ద్వారా డాక్టర్ హనుమంత్ రెడ్డికి మరింత విస్తృతంగా పనిచేసే అవకాశం లభించింది. ఇప్పటివరకు గ్రామ, జిల్లా స్థాయిలో రైతులతో మమేకమై పనిచేసిన ఆయన, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగనున్నారు. ముఖ్యంగా కౌలు రైతుల హక్కులు, పంట నష్ట పరిహారం, రుణ సౌకర్యాలు వంటి కీలక అంశాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది.

డాక్టర్ హనుమంత్ రెడ్డి గతంలోనుంచే రైతు సమస్యలపై చురుకైన పాత్ర పోషిస్తూ, కౌలు రైతుల కోసం పలు కార్యక్రమాలు నిర్వహించారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన చూపిన కృషి కారణంగానే పార్టీ అధిష్టానం ఆయనకు రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ రాష్ట్ర స్థాయి పదవిని అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర నాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చింత శరత్ కుమార్ రెడ్డి, జిల్లా నాయకులు ప్రకాష్ నాయుడు, ఇందుకూరి సురేందర్ రెడ్డి సహా అన్ని స్థాయిల నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

"నాకు అప్పగించిన ఈ రాష్ట్ర స్థాయి బాధ్యతను ఒక అవకాశంగా కాకుండా బాధ్యతగా భావిస్తున్నాను. కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి మరింత శక్తివంతంగా పనిచేస్తాను. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పోరాడుతాను" అని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రైతులతో అనుసంధానం పెంచుతూ, వారి సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి పరిష్కార మార్గాలను అన్వేషిస్తానని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే రైతుల సంక్షేమాన్ని ముందుంచి పనిచేస్తానని పేర్కొన్నారు. డాక్టర్ హనుమంత్ రెడ్డి రాష్ట్ర స్థాయి నియామకం కిసాన్ మోర్చాలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఆయన నాయకత్వంలో కౌలు రైతుల సమస్యలు మరింత ప్రాధాన్యత పొందే అవకాశముందని, రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి మరింత బలం చేకూరుతుందని నాయకులు అభిప్రాయపడుతున్నారు.



మంత్రి సత్య కుమార్‌యాదవ్‌తో హనుమంతు రెడ్డి





కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామితో హనుమంత రెడ్డి . రాష్ట్ర కార్యదర్శి చింత శరత్ కుమార్‌రెడ్డితో హనుమంత రెడ్డి

# ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**మండల టిడిపి నాయకులు..**

**అగళి (తెలుగోడు), ఏప్రిల్ 1:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపడుతోందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా బుధవారం టిడిపి నాయకులు సచివాలయ ఉద్యోగులతో కలిసి ఉదయం ఆరు గంటల నుండి ఆయా గ్రామాల నాయకులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు. సామాజిక భద్రతే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజాసంక్షేమం అభివృద్ధి ని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అద్భుతమైన పాలన అందిస్తున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమం లో మండల టిడిపి నాయకులు, ఎంపిడిఓ గంగాదర్,డిప్యూటీ ఎంపీడీవో రెడ్డి ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు,సచివాలయ సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్ లు,పెన్షన్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



ఇరిగేపల్లిలో సచివాలయ సిబ్బందితోపాటు పెన్షన్ పంపిణీలో పాల్గొన్న యువ నాయకులు మంజు చరణ్, మంజునాథ్



నరసంబూది గ్రామంలో లబ్ధిదారులకు పెన్షన్ అందిస్తున్న ఎంపీడీవో గంగాధర్






శ్రీ మారెమ్మ దేవి అమ్మవారి ఊరేగింపు. శ్రీ మారెమ్మ దేవి ఉత్సవాలలో పాల్గొన్న భక్తులు

## ముగిసిన శ్రీ మారెమ్మ దేవి

**వేడుకగా అమ్మవారి ఊరేగింపు .. ఎస్.ఐ. వలిబాషా బందోబస్తు..**

**అమరాపురం (తెలుగోడు), ఏప్రిల్ 1:** మండల పరిధిలోని వలస గ్రామంలో గత ఐదు రోజుల నుంచి జరుగుతున్న శ్రీ మారెమ్మ దేవి అమ్మవారి ఉత్సవం వలస, వీరప సముద్రం, నడులుడం గ్రామాలలో బుధవారంతో ముగిసింది.. చింత తోపు నుంచి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని మేళతాళాలతో భక్తుల కోలాహలం మధ్య మారమ్మ దేవి ఆలయం వరకు తీసుకుని వెళ్లి ఆలయ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు తమ కోర్కెలు తీర్చాలని పొరల దండలతో రోడ్డు పై పడుకొని అమ్మవారి స్పర్శ కోసం ఎదురుచూస్తున్నారు. పూజారి కాలు తగిలితే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తాదులకు ఆలయ కమిటీ వారు, గ్రామస్తులు తీర్థ ప్రసాదం అందజేశారు. శ్రీ మారెమ్మ దేవి ఉత్సవాల సందర్భంగా, షాపులు గాజుల అంగళ్లు, వ్యాపారాలు జోరు.శ్రీ మారెమ్మ దేవి ఉత్సవాల సందర్భంగా ఎస్సై వలీబాషా, ఎస్.ఐ. రామాంజనేయులు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



మారమ్మ దేవి ఉత్సవాల్లో ఏర్పాటుచేసిన అంగళ్లు





బందోబస్తు ఏర్పాటు చేస్తున్న ఎస్ఐ వలి బాష . ఎస్సై వాలీబాషా, ఏఎస్ఐ రామాంజనేయులును సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



రెవెన్యూ మంత్రి, జిల్లా కలెక్టర్‌తో నల్లమాడ తహసిల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి

## చుక్కల భూముల సమస్యకు చారిత్రాత్మక పరిష్కారం

**గోపేపల్లి రైతులకు పట్టాలు..**

**నల్లమాడ (తెలుగోడు), ఏప్రిల్ 1:** నల్లమాడ మండలం గోపేపల్లి గ్రామంలో చుక్కల భూముల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు పెద్ద ఊరట లభించింది. గ్రామంలో సుమారు 80 శాతం భూములు చుక్కల భూముల కింద ఉండటంతో రీ సర్వే అనంతరం పట్టాదారులకు సర్టిఫైడ్ 1బి పత్రాలు, పట్టాదారు పాసుపుస్తకాలు అందలేదు. దీంతో బ్యాంకు రుణాల పునరుద్ధరణ, భూముల క్రయవిక్రయాలు నిలిచిపోయి రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను నల్లమాడ తహశీల్దార్ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ స్పందించారు. సంయుక్త జిల్లా కలెక్టర్‌మౌర్య భరద్వాజ్ కూడా ప్రత్యేక చొరవ చూపి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పై అధికారుల ఆదేశాల మేరకు నల్లమాడ తహశీల్దార్ కే మనోజ్ కుమార్ రెడ్డి కదిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి అవసరమైన ఆర్ హెచ్ పత్రాలు ఇతర నకళ్లు స్వయంగా సేకరించి ప్రతిపాదనలు పంపించారు. ఈ ప్రతిపాదనలపై జిల్లా స్థాయిలో వేగంగా చర్యలు తీసుకొని 120 మంది రైతులకు చెందిన 305.68 ఎకరాల భూమిని చుక్కల భూముల నుంచి పట్టా భూములుగా మార్చుతూ చారిత్రాత్మక ఉత్తర్వులు జారీ చేశారు. ఏప్రిల్ ఒకటో తేదీన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ చేత గోపేపల్లి గ్రామ రైతులకు ఎన్ ఓ సీ పత్రాలు పంపిణీ చేశారు.

దశాబ్దాలుగా కొనసాగుతున్న చుక్కల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ శ్యాం ప్రసాద్, సంయుక్త జిల్లా కలెక్టర్ శ్రీ మౌర్య భరద్వాజ్, పుట్టపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి సువర్ణ, నల్లమాడ తహశీల్దార్ కే మనోజ్ కుమార్ రెడ్డి, గోపేపల్లి గ్రామ రెవెన్యూ అధికారి షైక్ మాలిక్ బాషకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వ్యవహారంలో కృషి చేసిన నల్లమాడ తహశీల్దార్ కే మనోజ్ కుమార్ రెడ్డి, గోపేపల్లి గ్రామ రెవెన్యూ అధికారి షైక్ మాలిక్ బాషలను జిల్లా అధికారులు ప్రశంసించారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న ఎస్సీ జనసంఘం రాష్ట్ర ఇన్చార్జి రాంప్రసాద్

## 14న ఘనంగా అంబేద్కర్ జయంతి

**ఎస్సీ జనసంఘం రాష్ట్ర ఇన్చార్జ్ మాల్యవంతం రాంప్రసాద్ ..**

**బత్తలపల్లి (తెలుగోడు), ఏప్రిల్ 1:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలోని మాల్యవంతం గ్రామంలో ఈ ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఎస్సీ జనసంఘం రాష్ట్ర ఇన్చార్జ్ మాల్యవంతం రాంప్రసాద్ తెలిపారు. బుధవారం మాల్యవంతం ఎస్సీ కాలనీలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని గ్రామస్తులతో వేడుకల ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.అనంతరం రాంప్రసాద్ మాట్లాడుతూ, ఈ నెల 14న జరిగే ఉత్సవాల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించడం, సభలు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువతకు అంబేద్కర్ ఆశయాలపై ప్రేరణాత్మక ప్రసంగాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వేడుకలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో పూజారి వీరనారప్ప, సీబీటీ మారెక్క, చిన్న నల్లప్ప, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, మంత్రుల దృష్టికి సమస్యలు

**వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ**

**రొళ్ల (తెలుగోడు), ఏప్రిల్ 1:** శ్రీ సత్య సాయి జల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అభివృద్ధిపై ుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా మంత్రులు సవితమ్మ సత్యకుమార్ యాదవ్ ఎమ్మెల్యే లు కార్పొరేషన్ చైర్మన్ లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు కుంచితీగా వక్కలిగ చైర్మన్ లక్ష్మి నారాయణ పాల్గొని నియోజక వర్గ అభివృద్ధిలో భాగంగా సమస్యలను కలెక్టర్ మంత్రులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.



సమీక్షా సమావేశంలో పాల్గొన్న వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ

## వారానికి ఒకసారి సరఫరా మాటలేనా..

**మార్చి 18 తర్వాత మండల కేంద్రంలో గ్యాస్ అందక వినియోగదారుల విలవిల.. పంపిణీపై సందేహాలు..**



**బత్తలపల్లి (తెలుగోడు), ఏప్రిల్ 1:** మండల కేంద్రంలో హెచ్‌పీ గ్యాస్ సరఫరాపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకులు గ్యాస్ సరఫరా సజావుగా కొనసాగుతోందని, వినియోగదారులు వదంతులను నమ్మవద్దని చెబుతుండగా, మరోవైపు వినియోగదారులు మాత్రం పూర్తిగా భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.ఏజెన్సీ నిర్వాహకుల ప్రకారం, అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో కొంత ఒత్తిడి ఉన్నప్పటికీ, గ్రామాలకు వారానికి ఒకసారి వెళ్లి బుకింగ్ చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి క్రమంగా సిలిండర్లు అందజేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం గ్యాస్ నిల్వలు కూడా సరిపడా ఉన్నాయని పేర్కొన్నారు.అయితే, స్థానిక వినియోగదారులు మాత్రం అందుకు విరుద్ధంగా ఆరోపణలు చేస్తున్నారు. మార్చి 18న గ్యాస్ పంపిణీ జరిగిన తర్వాత మండల కేంద్రంలో ఇంత వరకు గ్యాస్ పంపిణీ చేసింది లేదు. సాధారణ వినియోగదారులకు "స్టాక్ లేదు" అంటూ సిలిండర్లు ఇవ్వడం లేదని వారు అంటున్నారు.ఈ నేపథ్యంలో వారానికి ఒకసారి సరఫరా చేస్తున్నామంటే, ఆ గ్యాస్ ఎవరికిచ్చారు?అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. పెద్దోళ్ళకే ప్రాధాన్యం ఇచ్చి, సామాన్య వినియోగదారులను నిర్లక్ష్యం చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 17వ తేదిన గ్యాస్ బుకింగ్ చేసుకున్నవారికి కాకుండా 24 వ తేదీన బుక్ చేసుకున్నవారికి ఎలా పంపిణీ చేశారని వినియోగదారులు నిలదీస్తున్నారు. అంటే పెద్దవారికి మాత్రమే అందజేస్తున్నారని. పేదవారికి మాత్రం అందజేయడంలేదని అర్థం అవుతుంది.అధికారిక ప్రకటనలు ఒకవైపు, వాస్తవ పరిస్థితులు మరోవైపు ఉండటంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, గ్యాస్ సరఫరా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని, ప్రతి వినియోగదారునికి సమానంగా సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు నరవ దంపతులు. పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున. చిన్నతుంబళంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత వీరేష్ గౌడ్

# అవ్వాతాతలకు ఆసరాగా ముఖ్యమంత్రి చంద్రబాబు

## అట్టహాసంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ..

పెద్దకడబూరు (తెలుగోడు), ఏప్రిల్ 1:

పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాలలో మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద సామాజిక పింఛన్ల పంపిణీ అట్టహాసంగా జరిగింది. పెద్దకడబూరు గ్రామంలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా నరవ శశిరేఖ అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేశారు. ఎస్సీ కాలనీలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసేపు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, బీసీ కాలనీలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్టు రామాంజనేయులు, టీడీపీ బూత్ యూనిట్ ఇన్ చార్జ్ తలారి అంజీ, సొసైటీ అధ్యక్షులు మీ సేవ ఆంజనేయులు వృద్ధులు, వికలాంగులు, వితంతులకు పింఛన్లు పంపిణీ చేశారు. బసలదొడ్డిలో టీడీపీ సీనియర్ నాయకులు గవిగట్టు ఈరన్న, చిన్నతుంబళంలో టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప, టీడీపీ సీనియర్ నాయకులు వీరేష్ గౌడ్, సాగునీటి సంఘం అధ్యక్షులు చాకలి నారాయణ, టీడీపీ మండల కార్యదర్శి పూజారి ఈరన్న, టీడీపీ గ్రామ అధ్యక్షులు నరసింహులు, టీడీపీ నాయకులు ఏక హనుమంతు, జాలవాడిలో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న టీడీపీ గ్రామ అధ్యక్షులు బోయ యంకన్న, రేషన్ డీలర్ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు రాముడు, వీరేష్, తాయన్న రామకృష్ణ, భీమేష్, రంగన్న పింఛన్లు అందజేశారు. హెచ్ మురవణి గ్రామంలో సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, టీడీపీ గ్రామ అధ్యక్షులు బోయ సొంటెన్న, బూత్ ఇన్ చార్జ్ దుమ్మల శివ, ఉరుకుందు, వీరేష్, కంబదహాల్ లో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప, బూత్ యూనిట్ ఇన్ చార్జ్ మురళీ సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. చిన్నకడబూరులో ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గోనుమాను నరసన్న, కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న, టీడీపీ గ్రామ అధ్యక్షులు కల్లు లక్ష్మన్న, బాపులదొడ్డిలో టీడీపీ సీనియర్ నాయకులు నర్సిరెడ్డి, హనుమాపురంలో టీడీపీ నాయకులు బీపీ ఈరన్న, రంగన్న, రాజశేఖర్, పీకలబెట్టలో టీడీపీ నాయకులు తోవి ఈరన్న, హనుమంతు, ఓబులేష్, కంబళదిన్నెలో టీడీపీ నాయకులు నాగేంద్ర, కల్లుకుంటలో టీడీపీ నాయకులు దాసప్ప రెడ్డి, తాయన్న, బీసీ నరసప్ప, మేకడోణలో టీడీపీ నాయకులు హజరత్ వలి, రాఘవరెడ్డి, వడ్ల ఖాజా, నౌలేకల్ లో టీడీపీ నాయకులు నరసింహులు, మానప్ప, అయ్యప్ప, నగేష్, ముచ్చిగిరిలో టీడీపీ నాయకులు బెల్లం ఈరన్న, వెంకటేష్ అవ్వాతాతలకు పింఛన్లను పంపిణీ చేశారు. గంగులపాడులో ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు, టీడీపీ నాయకులు హనుమేశప్ప, సోమన్న, బాషా, గవిగట్టులో టీడీపీ నాయకులు ఉప్పర శివయ్య, ఉప్పర మునిస్వామి, బజారి, హులికన్వి గ్రామంలో టీడీపీ గ్రామ అధ్యక్షులు సత్యన్న, ఓబులేష్, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అవ్వాతాతలకు పంపిణీ చేశారు. అవ్వాతాతలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వరంలాంటివని స్పష్టం చేశారు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ ప్రతి నెల క్రమం తప్పకుండా ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. సామాజిక పింఛన్ల కోసం కూటమి ప్రభుత్వం నెలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.


కంబదహాల్‌లో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప


బాపులదొడ్డిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత నర్సిరెడ్డి


వికలాంగులకు పింఛన్లు అందజేస్తున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసేపు


జాలవాడిలో అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత ముక్కన్న


బసలదొడ్డిలో అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత గవిగట్టు ఈరన్న


వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు


చిన్నకడబూరులో సామాజిక పింఛన్లు అందజేస్తున్న టీడీపీ నేతలు


హులికన్విలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత ఓబులేష్. హనుమాపురంలో పింఛన్లు అందజేస్తున్న టీడీపీ నేత బీపీ ఈరన్న. గంగులపాడులో సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత బాబురావు. బీసీ కాలనీలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్టు రామాంజనేయులు


ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

## కోసిగిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

కోసిగి (తెలుగోడు), ఏప్రిల్ 1:

కోసిగిలో ఎన్టీఆర్ భరోసా పింఛడ్లను టీడీపీ మండల అధ్యక్షుడు పల్లెపాడు రామిరెడ్డి కోసిగి మాజీ సర్పంచ్ ముత్తిరెడ్డి తదితరులు బుదవారం నాడు పంపిణీ చేశారు. మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు పింఛన్లు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ప్రజల అదృష్టం అని వారు అన్నారు. కోసిగి లోని 1 వార్డులో ప్రతి ఇంటికి తిరిగి దివ్యాంగులకు వితంతువులకు వృద్ధులకు పింఛన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సారెడ్డి. మాణిక్యరాజు, అరవిలి వీరేష్,వక్రాని వెంకటేష్, నాడిగినీ అయ్యన్న, సాతనూర్ కోసిగయ్య., హాలగుండా కోసిగయ్య ,గుండాల వీరయ్య, మల్లారెడ్డి వెంకటేష్, ఎస్సీ సెల్ సొట్టయ్య, మైనారిటీ నాయకులు గౌస్ అధికారులు పాల్గొన్నారు.

## అమరావతి విషయంలో ఏకాభిప్రాయం అవసరం

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె . రామకృష్ణ..

గుంటూరు (తెలుగోడు), ఏప్రిల్ 1:


అమరావతి రాజధాని అంశంపై కేంద్రంలో పార్లమెంట్‌లో తీర్మానం చేయబోతుండటం, ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలపడం కొంత ఆలస్యమైనా మంచి పరిణామమని సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు. అమరావతిని రాజధానిగా కొనసాగించాలనే విషయంలో సిపిఐ మొదటి నుంచే స్పష్టమైన వైఖరితో ఉందని తెలిపారు. 1953లోనే విజయవాడ రాజధానిగా ఉండాలని కమ్యూనిస్టు నాయకులు, ముఖ్యంగా చంద్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య, తరిమెల నాగిరెడ్డి గారు సూచించారని గుర్తుచేశారు. అమరావతి అంశాన్ని రాజకీయ వివాదంగా మార్చకుండా అన్ని పార్టీలు కలిసికట్టుగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మద్దతు తెలిపిందన్నారు. రాజకీయంగా వేర్వేరు అభిప్రాయాలు ఉండటం సహజమే కానీ రాజధాని అంశంలో మాత్రం ఏకాభిప్రాయం అవసరమని పేర్కొన్నారు. అధికార పార్టీ ప్రతిపక్షాన్ని ఒప్పించే విధంగా చర్చలు జరపాలని, రెచ్చగొట్టే విధానాలు అవలంబించకూడదని చంద్రబాబు నాయుడుకు సూచించారు. రెండో విడత భూముల సేకరణపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతుల నుంచి తీసుకున్న భూముల్లోనే రాజధాని నిర్మాణం పూర్తి చేయాలని, మళ్లీ భూములు సేకరించడం తొందరపాటు నిర్ణయమని అన్నారు. రైతుల ఆందోళనలను గౌరవించి, వారి విశ్వాసాన్ని దెబ్బతీయకుండా ప్రభుత్వం ముందుకు సాగాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి అభివృద్ధిని వేగవంతం చేయాలని అభిప్రాయపడ్డారు. అలాగే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

# భక్తిశ్రద్ధలతో హాజీమలంగ్ బాబా షరీఫ్ ఉరుసు

### భక్తులతో కళకళలాడిన దర్గా ప్రాంగణం .. అన్నదానం, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం..

పెద్దకడబూరు (తెలుగోడు), ఏప్రిల్ 1:

పెద్దకడబూరు గ్రామ శివారులో వెలసిన శ్రీ ఫకీర్ సాబ్ హాజీ మలంగ్ బాబా షరీఫ్ దర్గా వద్ద ఉరుసు మహోత్సవం బుధవారం దర్గా ధర్మకర్తలు బాబు, నరసింహులు, రాముడు ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉరుసు మహోత్సవం సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలు మరియు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి దర్గా వద్ద ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు హాజీమలంగ్ బాబా షరీఫ్‌ను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. కొలిచే భక్తుల పాలిట కొంగు బంగారంగా భావించే హాజీ మలంగ్ బాబా షరీఫ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ తమకు లభిస్తున్నాయని భక్తులు విశ్వాసం వ్యక్తం చేశారు. మహోత్సవం సందర్భంగా దర్గా ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు నిరంతరం దర్శనానికి తరలి రావడంతో అక్కడ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్గా ధర్మకర్తలు తగిన ఏర్పాట్లు చేశారు. మహోత్సవానికి విచ్చేసిన భక్తుల కోసం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదానంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. రాత్రి సమయంలో దర్గా వద్ద ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించడంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నిర్వాహకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.


ఉరుసు సందర్భంగా ప్రత్యేక పూజలు అందుకున్న శ్రీ హాజీ మలంగ్ బాబా షరీఫ్


హాజీ మలంగ్ బాబా షరీఫ్‌కు ప్రత్యేక పూజలు చేసిన దర్గా ధర్మకర్త బాబు



## నవోదయకు విద్యార్థిని మేఘన ఎంపిక

కోసిగి (తెలుగోడు), ఏప్రిల్ 1:

కోసిగికి చెందిన వగ్గా చంద్రశేఖర్, పవిత్ర దంపతుల కుమార్తె వగ్గా మేఘన నవోదయకు ఎంపికైంది. ఈ విద్యార్థి స్థానిక శ్రీ చైతన్య యూపీ పాఠశాల లో 5వ తరగతి చదువు తుంది. నవోదయ ఎంపిక పట్ల పాఠశాల యాజమాన్యం లక్ష్మన్న, శ్యామ్ ప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

### టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున

పెద్దకడబూరు (తెలుగోడు), ఏప్రిల్ 1:

ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప, టీడీపీ గ్రామ అధ్యక్షులు నరసింహులు, టీడీపీ నేత ఏక్ హనుమంతు పిలుపునిచ్చారు. బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకం కింద ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్యను తగ్గిస్తూ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, చెరువులు, కాలువలు, రహదారులు వంటి పనులను చేపట్టడం ద్వారా గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. గ్రామీణ కార్మికులు ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి హామీ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ గణేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో కూలీలు పాల్గొన్నారు.


వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకం కింద ఉపాధి పనులను ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు


సతీసమేతంగా ఒంటిమిట్ట పుణ్యక్షేత్రంలో శ్రీ సీతారాముల వారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు





వీరాపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న తాలూకా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప

## ఇంటింటా పింఛన్లు పంపిణీ

**అమరాపురం (తెలుగోడు), ఏప్రిల్ 1:**
మండలంలో వివిధ గ్రామాలలో సామాజిక పింఛన్లు సజావుగా బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆలద పల్లిలో ఇంటింటా మాజీ సర్పంచ్ పాండు సచివాలయ సిబ్బందితో పింఛన్లను పంపిణీ చేశారు. వీరాపురం గ్రామంలో ఇంటింటా తాలూకా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప సచివాలయ సిబ్బందితో సామాజిక పింఛన్ల పంపిణీ నిర్వహించారు. తమ్మడే పల్లిలో ఇంటింటా తెలుగుదేశం సీనియర్ నాయకుడు శివలింగప్ప గ్రామ సచివాలయ సిబ్బందితో సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు.





తమ్మడేపల్లిలో సీనియర్ తెలుగుదేశం నాయకుడు శివలింగప్ప, ఆలద పల్లిలో మాజీ సర్పంచ్ పాండు పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## వైఎస్ జగన్‌ను కలిసిన వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి

**తాడేపల్లి, ఏప్రిల్ 1:**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి బుధవారం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిశారు.



# ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనుడు వైఎస్ జగన్

### రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్ సభ ఆమోదం.. చారిత్రాత్మక ఘట్టం .. మంత్రి ఆనం..

**సంగం (తెలుగోడు), ఏప్రిల్ 1:**
గడిచిన ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ ను అప్పుల ఊబిలోకి నెట్టి దాదాపు పది లక్షల 50 వేల కోట్ల రూపాయల అప్పులను కూటమి ప్రభుత్వానికి అప్పచెప్పారని గడిచిన ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ ను అప్పుల ఊబిలోకి నెట్టి దాదాపు పది లక్షల 50 వేల కోట్ల రూపాయల అప్పులను కూటమి ప్రభుత్వానికి అప్పచెప్పారని మంత్రి ఆనం ఆరోపించారు. అందుకుగాను ప్రతి సంవత్సరం వడ్డీగా 1,40,000 కోట్ల రూపాయల భారాన్ని కూటమి ప్రభుత్వం కడుతుంది అని తెలిపారు. పోనీ ఈ అప్పులు ఏమైనా అభివృద్ధి కోసం చేశారా అంటే ఒక రూపాయి పెట్టి సిమెంట్ రోడ్డు వేసిన దాఖలాలు లేవు, ఒక గ్రామంలో ఇంటికి కళాయి ఇచ్చిన దాఖలాలు లేవు, అమ్మ వడి కూడ సరిగా అమలు చేయలేదు అన్నారు. ఇలా అభివృద్ధి చేయకపోంగా అప్పుల ఉబిలోకి ఆంధ్రప్రదేశ్ నెట్టిన ఘనుడు వైఎస్ జగన్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు .ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేసి, మూడు రాజధానులు అంటూ వైసీపీ ప్రభుత్వం మూడుముక్కలాటాడిందన్నారు. కర్నూలు,అమరావతి, విశాఖపట్నం అంటూ పూటకో రాజధాని అంటూ చెబుతూ విశాఖపట్నం నది తీరాన 700 కోట్లతో ప్యాలస్ నిర్మించుకున్న ఘనుడు జగన్ అంటూ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆగ్రహించారు. ఆరోపించాఆరు. అందుకుగాను ప్రతి సంవత్సరం వడ్డీగా 1,40,000 కోట్ల రూపాయల భారాన్ని కూటమి ప్రభుత్వం కడుతుంది అని తెలిపారు. పోనీ ఈ అప్పులు ఏమైనా అభివృద్ధి కోసం చేశారా అంటే ఒక రూపాయి పెట్టి సిమెంట్ రోడ్డు వేసిన దాఖలాలు లేవు, ఒక గ్రామంలో ఇంటికి కళాయి ఇచ్చిన దాఖలాలు లేవు, అమ్మ వడి కూడ సరిగా అమలు చేయలేదు అన్నారు. ఇలా అభివృద్ధి చేయకపోంగా అప్పుల ఉబిలోకి ఆంధ్రప్రదేశ్ నెట్టిన ఘనుడు వైఎస్ జగన్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు .
ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేసి, మూడు రాజధానులు అంటూ వైసీపీ ప్రభుత్వం మూడుముక్కలాటాడిందన్నారు. కర్నూలు,అమరావతి, విశాఖపట్నం అంటూ పూటకో రాజధాని అంటూ చెబుతూ విశాఖపట్నం నది తీరాన 700 కోట్లతో ప్యాలస్ నిర్మించుకున్న ఘనుడు జగన్ అంటూ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆగ్రహించారు.
జెండాదిబ్బ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. 2024 ఎన్నికల్లో



గ్రామంలో పర్యటిస్తున్న మంత్రి ఆనం



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి ఆనం

తనకు భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో పలు అభివృద్ధి పనులను బుధవారం మంత్రి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 62,60,364 మంది లబ్ధిదారులకు రూ. 2724 కోట్ల 44 లక్షలు ఏప్రిల్ 1న వారి ఇంటి వద్దకే అందిస్తున్నామని తెలిపారు. ఈ మాసపు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ఉదయగిరి నియోజకవర్గంలో ప్రారంభించినట్లు మంత్రి ఆనం వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో 2,91,420 మందికి రూ.127 కోట్ల 7 లక్షలు, ఆత్మకూరు నియోజకవర్గంలో 36,510 మందికి రూ.16 కోట్ల 15 లక్షల 47 వేల 500, సంగం మండలంలో 6,468 మందికి రూ.2 కోట్ల 81 లక్షల 79 వేల 500, జెండాదిబ్బ సచివాలయంలో 558 మందికి రూ.23 లక్షల 89 వేల రూపాయలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా రూ.1 కోటి 51 లక్షల వ్యయంతో 100 శాతం సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించామని, రూ.44.50 లక్షల జల జీవన్ మిషన్ నిధులతో ప్రతి ఇంటికి సురక్షిత తాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. అదేవిధంగా రూ.27 లక్షలతో ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టామని చెప్పారు.
గ్రామ ప్రజలు, మహిళలు, కూటమి నాయకులు ఘన స్వాగతం పలకడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని మంత్రి పేర్కొన్నారు. జెండాదిబ్బ గ్రామ ప్రజల కోసం అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను 100 శాతం కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఆర్ అండ్ బీ శాఖ నిధులతో రూ.1 కోటి వ్యయంతో ఎన్‌బీబీ రోడ్ నుండి సిమెంట్, బీటీ రోడ్డు నిర్మాణం చేపడతామని, పీఆర్ శాఖ నిధులతో రూ.1.50 కోట్ల వ్యయంతో అరవపాలెం గ్రామానికి శాశ్వత రహదారి నిర్మిస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం, పక్కా ఇళ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.
జాబ్ క్యాలెండరు ఇస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం 16000 వేల మందికి నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. అలాగే పోలీస్ శాఖలో5000 పైచిలుకు కానిస్టేబుల్ ఖాళీలను గుర్తించి వాటికి కూడా నియామకాలు జరిపారన్నారు.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యమని మంత్రి ఆనం తెలిపారు.
లోక్‌సభ సాక్షిగా ఆంధ్రుల రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు ల ఆమోదం తెలపడం చారిత్రాత్మక ఘట్టమని మంత్రి ఆనం హర్షం వ్యక్తం చేశారు.. కూటమి ప్రభుత్వ పాలనలో ఇప్పటికే జెండాదిబ్బ గ్రామ ప్రజలకు రూ.9 కోట్ల 63 లక్షల 44 వేల 600 రూపాయలు "సూపర్ సిక్స్" సంక్షేమ పథకాల ద్వారా అందించినట్లు మంత్రి ఆనం తెలిపారు.



మంత్రి ఆనంను గజమాలతో సన్మానించిన నాయకులు

## మంత్రి ఆనంకు ఘన స్వాగతం

### తెలుగుదేశం పార్టీ నాయకులు..

**సంగం (తెలుగోడు), ఏప్రిల్ 1:**
మండలంలోని జండా దిబ్బ గ్రామపంచాయతీలో బుధవారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి పర్యటన సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల నారాయణ నాయుడు. కంచర్ల నరేష్ నాయుడు ఆధ్వర్యంలో మంత్రికి గజమాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. పంచాయతీ పరిధిలోని వివిధ రకాల అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ఏర్పాటుచేసిన ఆ నాయకులు మంత్రికి అన్ని విధాలుగా సహకారం అందించిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని పెన్షన్ల పంపిణీకి మండల పరిషత్ ఎంపీడీవో ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పంచాయతీరాజ్ అధికారులకు ఇరిగేషన్ శాఖ అధికారులకు మంత్రి పర్యటన విజయవంతానికి శ్రీకారం చుట్టిన ప్రతి అధికార యంత్రాంగానికి ఈ సందర్భంగా పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో గ్రామ గ్రామాభివృద్ధికి సహకరిస్తామని మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి చెప్పిన మాట ప్రకారం సుమారు రెండున్నర కోట్ల రూపాయల విలువ కలిగిన పనులకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేసుకునేందుకు అవకాశం కల్పించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. జనసేన పార్టీ నాయకుడు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామిని నదిలో పూజలు చేస్తున్న అర్చకులు

## భక్తి శ్రద్ధల నడుమ అయ్యప్పకు నీరాజనం

### అయ్యప్ప జన్మ నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు ..

**టి.సుండుపల్లి (తెలుగోడు), ఏప్రిల్ 1:**
శబరిమల అయ్యప్ప స్వామి జయంతి వేడుకల సందర్భంగా అయ్యప్ప గురు స్వాములు ఫించానది బహుదా నదిలో ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు స్థానిక శివాలయంలో అయ్యప్ప విగ్రహాన్ని రాయవరం రెడ్డివారిపల్లి రహదారిలోని బహుద నదిలో గురు స్వాములు నాగరాజు ధనుంజయ రెడ్డి శివయ్య అయ్యప్ప స్వామి విగ్రహానికి భస్మాభిషేకం పూలాభిషేకం పంచామృతాభిషేకం నిర్వహించి పూజలు చేశారు. అనంతరం స్వామి వారి విగ్రహాన్ని బహుదానదిలో స్థానాలు ఆచరించి జలాభిషేకం చేశారు ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మాలాధారణ భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం శివయ్య గురుస్వామి భక్తులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు .

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కడపల జన్మదిన వేడుకలు

**కదిరి (తెలుగోడు), ఏప్రిల్ 1:**
మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కదిరిలోని ఆయన స్వగృహంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాలకు చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు పెద్ద ఎత్తున హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కడపల మోహన్ రెడ్డికి నాయకులు ఘనంగా సత్కారం నిర్వహించి, కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఆయనను మాటిస్తే మడమ తిప్పని నాయకుడిగా అభివర్ణిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్న నాయకత్వాన్ని ప్రశంసించారు. రాజకీయాల్లో నిబద్ధత, మాట నిలబెట్టుకోవడంలో కడపల ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడని కొనియాడారు. వైయస్సార్సీపి శ్రీ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుటాల రమణారెడ్డి, పుట్టపర్తి రూరల్ మాజీ కన్వీనర్ గంగాధర్, నల్లమాడ కన్వీనర్లు లక్ష్మిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, ఎంపీపీ షామీర్ భాష, నాయకులు జగన్మోహన్ చౌదరి, వెంకట రంగారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రామచంద్రారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఎద్దుల సతీష్ రెడ్డి, నల్లమాడ మాజీ ఎంపీపీ జయరాం రెడ్డి, టీడీ సుదర్శన్ రెడ్డి, కురుమాల రవిచంద్ర రెడ్డి, లక్ష్మీపతి రెడ్డి, ఉత్తమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కడపల మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అండగా నిలిచే నాయకత్వం మరింత కాలం కొనసాగాలని కోరారు.



మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్ రెడ్డిని సత్కరిస్తున్న వైసీపీ నాయకులు

## 482 మంది వైద్యులకు నియామక ఉత్తర్వులు

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్..

**అమరావతి (తెలుగోడు), ఏప్రిల్ 1:**
ప్రజారోగ్య శాఖ (డైరెక్టర్ అఫ్ పబ్లిక్ హెల్త్-డీహెచ్) ద్వారా శాశ్వత ప్రాతిపదికన (రెగ్యులర్ )482 మంది వైద్యులకు బుధవారం నియామక ఉత్తర్వులు జారీచేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఉత్తర్వులు పొందిన వారు 15 రోజుల్లోగా విధుల్లో చేరాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్లు, బోధనాసుపత్రుల్లో ట్యూటర్ల కేటగిరిలో కలిపి 636 పోస్టుల భర్తీకి కిందటేడాది నోటిఫికేషన్ (13/2025) జారీచేయగా సుమారు 5వేల వరకు దరఖాస్తులు వచ్చాయి. ఎంబీబీఎస్ అర్హతతో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రిజర్వేషన్, ఇతర నియము నిబంధనల ప్రకారం ఎంపిక చేసిన జాబితాను మార్చి 11న నియామక బోర్డు ప్రకటించింది. దీనికి అనుగునంగా స్పోర్ట్స్ కేటగిరి మినహాయించి 611 పోస్టుల భర్తీ చర్యల్లో భాగంగా ఎంపికైన వారి నుంచి సోమవారం ఉదయం 11 నుంచి మంగళవారం రాత్రి 9 గంటల వరకు ఆప్షన్లు (ఐచ్ఛికాలు) స్వీకరించారు. తొలుత ప్రకటించిన సమయం కంటే అభ్యర్థుల విజ్ఞప్తిమేరకు అప్షన్ల నమోదు సమయాన్ని అదనంగా పెంచారు. నియామక కౌన్సిలింగ్ ప్రక్రియ, పోస్టింగ్ ఉత్తర్వులు జారీ పూర్తిగా పారదర్శకంగా ఆన్లైన్‌లో జరిగింది. 611 పోస్టులకుగాను 482 మంది అభ్యర్థులు స్పందించారు. నియమ నిబంధనలు అనుసరించి, వీరందరికీ ఆన్లైన్ ద్వారానే బుధవారం పోస్టింగు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగిత రహితంగానే ఈ ప్రక్రియ మొత్తం జరిగింది. ఇంతకుముందు వరకు జూమ్ కాన్ఫరెన్స్ విధానంలో డిస్ప్లే చేసిన ఖాళీలకు అనుగుణంగా భర్తీ చేశారు.

## వైభవంగా అక్కమహాదేవి జయంతి

**శ్రీశైలం (తెలుగోడు), ఏప్రిల్ 1:**
శ్రీశైలం మహా క్షేత్రంలో శ్రీశైలమల్లికార్జునస్వామివారి పరమ భక్తులలో ఒకరైన శివశరణి అక్కమహాదేవి జయంత్యోత్సవం బుధవారం ఉదయం సంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది ప్రాంగణంలోని అక్కమహాదేవి వారికి పంచామృత అభిషేకం, జలాభిషేకం తదితర విశేషపూజలు జరిపించారు. జయంత్యోత్సవ సంకల్పం పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించారు. అనంతరం స్తోత్రపఠనతో అక్కమహాదేవి వారిని పంచామృతాలతోనూ, ఆలయప్రాంగణంలోని మల్లికాగుండ జలంతోనూ అభిషేకించి షోడశోపచారపూజలు నిర్వహించారు. చివరగా అక్కమహాదేవి వారికి పుష్పాంజలి సమర్పించారు. 12వ శతాబ్దంలో కన్నడ ప్రాంతాన శివశరణులుగా ప్రసిద్ధి పొందిన మహాభక్తులలో అక్కమహాదేవి ఒకరు. వీరవిరాగిణిగా పేరొందిన అక్కమహాదేవి,శ్రీశైలమల్లికార్జునస్వామివారిని తమ భాగస్వామిగా భావించి తరించింది. శ్రీశైల మల్లికార్జునుడిపై ఎన్నో వచనాలను చెప్పిన అక్కమహాదేవి సంస్కృత,కన్నడ భాషలలో ఎంతో ప్రవీణురాలని చెప్పబడుతోంది. కన్నడ వచన సారస్వతంలో ఈమెను విశిష్ట వచనా రచయిత్రిగా సాహితీవేత్తలు పేర్కొంటారు. ఇప్పటికీ అక్కమహాదేవి వచనాలు శివశరణాలనే పేరుతో ఎంతో ప్రచారంలో ఉన్నాయి. ఈ వచనాలలో మధుర భక్తే కాకుండా జ్ఞాన, వైరాగ్యాలకు సంబంధించిన ఎన్నో అంశాలు కనిపిస్తాయి. శ్రీశైల మల్లికార్జునునిలో ఐక్యం కావాలనే చిరకాలవాంఛ గల అక్కమహాదేవి తన జీవితపు చివరి రోజులను శ్రీశైలంలోనే గడిపింది. ప్రస్తుతం అక్కమహాదేవి గుహలుగా పిలువబడుతున్న ఇక్కడి గుహలలో కొంతకాలం తపస్సు చేసిన ఈ సాధకురాలు ఇక్కడి కదళీవనంలో మరికొంతకాలం తపస్సుచేసి, ఈ కదళీవనంలోనే సిద్ధి పొందింది. ఆలయప్రాంగణములోని అక్కమహాదేవివారికి ప్రతిరోజు కూడా పూజాదికాలు జరిపిస్తున్నారు.
ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, సహాయ కార్యనిర్వహణాధికారి కె.వెంకటేశ్వరరావు, బి.మల్లికార్జునరెడ్డి, పర్యవేక్షకులు డి. రాధకృష్ణ, అర్చకస్వాములు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**ప్రవచనం..**
అక్కమహాదేవిజయంతిని పురస్కరించుకుని బుధవారం సాయంకాలం భ్రామరీ కళావేదిక ( నిత్యకళారాదన వేధిక) పై అక్కమహాదేవి జీవిత విశేషాలపై డా. ఎం. మహంతయ్య ప్రవచన కార్యక్రమము ఏర్పాటు చేయబడింది



అక్కమహాదేవికి పూజలు చేస్తున్న దృశ్యం



గిరిప్రదక్షిణకు బయలుదేరిన ఉత్సవ మూర్తులు

## సాంప్రదాయబద్ధంగా శ్రీశైల గిరిప్రదక్షిణ

**శ్రీశైలం (తెలుగోడు), ఏప్రిల్ 1:**
శ్రీశైలం మహా క్షేత్రంలో బుధవారం ఉదయానికి పౌర్ణమి ఘడియలు రావడంతో దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ సంప్రదాయబద్ధంగా నిర్వహించారు . బుధవారం సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభమైంది . ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి చేరుకుంటుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంది. రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగిసింది.
శ్రీశైలక్షేత్రంలోని ప్రాచీనమఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహిస్తున్నారు. గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులందరికీ ప్రదక్షిణానంతరం శ్రీస్వామివార్లదర్శనం కల్పించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు .



అక్కమహాదేవికి పూజలు చేస్తున్న అర్చక స్వాములు. కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు దంపతులు



శ్రీశైలంలో గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు



క్రీడా మైదానంలో పోటీలను ప్రారంభించి మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ . క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున,ఎంఈఓలు గోవిందరాజులు, హరికృష్ణ

# యువతకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం

## సన్ రైజర్స్ స్కూల్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు..

**బెళగుప్ప (తెలుగోడు), ఏప్రిల్ 1:**

బెళుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం నుంచి నిర్వహించబడిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు అభినందనీయమని ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంఈఓ లు గోవిందరాజులు, హరికృష్ణ, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ, టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రమైన బెళుగుప్ప ఎన్టీఆర్ స్టేడియంలో సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండంట్ మారెన్న, డైరెక్టర్లు నాగభూషణ, చిన్న తిప్పయ్య ఆధ్వర్యంలో ఘనంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంఈఓ లు గోవిందరాజులు, హరికృష్ణ, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ, టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు మంచి విద్యతోపాటు, యువతకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా యువకులు



బ్యాటింగ్ చేసి క్రికెట్ మ్యాచ్ను ప్రారంభిస్తున్న టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున

కూడా ఈ క్రికెట్ క్రీడా పోటీలను సద్వినియం చేసుకొని, మంచి క్రీడా నైపుణ్యాన్ని పొందాలన్నారు. ముఖ్యంగా ప్రతి క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఉండాలని గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ముఖ్యంగా 1985 లో బెళుగుప్ప కు వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ఈ స్థలం లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే సమీపంలో ఆసుపత్రిలో ఆ రాత్రి బస చేశారు. ఈ స్థలానికి అప్పటి నుండి ఎన్టీఆర్ స్టేడియం గా స్థానిక యువకులకు క్రికెట్ పోటీలకు ఉపయోగకరంగా మారిందని టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున పేర్కొన్నారు. వర్షం కారణంగా పూర్తిగా పాడైన ఎన్టీఆర్ స్టేడియం క్రీడా మైదానాన్ని సన్ రైజర్స్ మోడల్ స్కూల్ యాజమాన్యం ఎంతో కష్టపడి, గ్రౌండ్ ను సిద్ధం చేశారన్నారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, డైరెక్టర్లు నాగభూషణ చిన్న తిప్పయ్య మాట్లాడుతూ యువతకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని ఉద్దేశంతో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలకు రాయదుర్గం, కనేకల్లు, కళ్యాణదుర్గం, ఉరవకొండ, కనేకల్,ఆత్మకూరు వివిధ ప్రాంతాల నుంచి 40 జట్లు పోటీలు పాల్గొన్నారన్నారు. ఈనెల 14వ తేదీ వరకు ఈ పోటీలు జరుగుతాయన్నారు. పోటీలు విన్నర్స్ జట్టుకు 30 వేల రూపాయల నగదు తో పాటు, విన్నర్స్ ట్రోఫీ, రన్నర్స్ జట్టు కు 15 వేల నగదు తో పాటు రన్నర్స్ ట్రోఫీ, మ్యాన్ ఆఫ ద సిరీస్,మ్యాన్ ఆఫ ద మ్యాచ్ లు అందచేస్తామన్నారు.అనంతరం అధికారులు, నాయకులు ప్రారంభపు మ్యాచ్ హనకనహాల్ జట్టు, యర్రగుడి జట్లు బలపడగా టాస్ వేసి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంఈఓ లు గోవిందరాజులు, హరికృష్ణ,రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ, టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, ఈవోఆర్డీ గోపాల్, పంచాయతీ కార్యదర్శి మంజునాథ్ , విఆర్ఓ ఎర్రిస్వామి, లైన్మెన్ రుద్రమణి,ఆర్గనైజర్లు విజయ్ గుండ్లపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...

***తొలి రోజు మ్యాచ్‌లో హనకనహాల్, తిమ్మసముద్రం విజయం..***

ప్రారంభం మ్యాచ్ లో ఎర్రగుడి 7.3 ఓవర్లలో 52 రన్నలు సాధించి ఆల్ అవుట్ కాగా, అనంతరం బ్యాటింగ్ చేపట్టిన హనకనహాల్ జట్టు ఆరు ఓవర్లలో నాలుగు



హనకనహాల్ క్రీడాకారుడు భరత్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మెమెంటోను అందిస్తున్న పాఠశాల డైరెక్టర్ చిన్న తిప్పయ్య . తిమ్మసముద్రం క్రీడాకారుడు వసీంకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందిస్తున్న పాఠశాల డైరెక్టర్ నాగభూషణ

వికెట్ల కోల్పోయి 56 రన్ లు సాధించి విజయం సాధించారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ హనకనహాల్ క్రీడాకారుడు భరత్ అందుకున్నాడు. అలాగే మధ్యాహ్నం జరిగిన మ్యాచ్ లో తిమ్మసముద్రం బ్యాటింగ్ చేపట్టి 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 114 రన్ లు చేయగా, అనంతరం బ్యాటింగ్ చేపట్టిన శీర్పి జట్టు 10 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి కేవలం 80 రన్ లు మాత్రమే సాధించిడం తో తిమ్మసముద్రం జట్టు గెలుపొంది, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వసీం అందుకున్నాడు. బెళుగుప్ప ఎన్టీఆర్ క్రీడా మైదానంలో సన్ రైజర్స్ స్కూల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంఈఓ లు గోవిందరాజులు, హరికృష్ణ,రీ సర్వే డిటి గురుబ్రహ్మ, టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, అధికారులు, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ గోవిందరాజులు. టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున. తొలి మ్యాచ్‌కు టాస్ వేస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ



శివలింగయ్యను అరెస్టు చేసిన గుత్తి పోలీసులు

## భార్యను చంపిన కేసులో భర్త అరెస్టు

**గుత్తి (తెలుగోడు), ఏప్రిల్ 1:**

గుత్తి మండల పరిధిలోని పూలకుంట గ్రామ శివారులో రెండు రోజుల క్రితం భార్య లక్ష్మిని హత్య చేసిన కేసులో ఆమె భర్త శివలింగయ్యను బుధవారం గుత్తి పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను గుత్తి పోలీసులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గుంతకల్లు మండలం మైనాపురం గ్రామానికి చెందిన శివలింగయ్య గత కొంతకాలంగాతన భార్య లక్ష్మి ప్రవర్తన మీద అనుమానంతో గొడవపడేవాడని పోలీసులు తెలిపారు. ఆమె ప్రవర్తన పై అనుగుణంతో ఆమెను ఎలాగైనా అంత ముందించాలని పథకం రూపొందించుకున్నాడు. ఈ క్రమంలోనే బళ్లారిలో జరిగే దేవరకు వెళ్ళడానికి ఉదయం సుమారు 7 గంటలకు కదిరిపల్లి గ్రామం నుండి తన భార్యను మోటార్ సైకిల్‌పై ఎక్కించుకొని గుత్తి మండలం పూలకుంట గ్రామ సమీపంలో గల ఎస్ ఆర్ కె కంకర ఫ్యాక్టరీ క్వారీ ప్రాంతంలోకి తీసుకుపోయి అక్కడ గొడవపెట్టుకొని 9:30 గంటల సమయంలో రాళ్ళతో తలపై బలంగా కొట్టాడు. దీంతో ఆమెఅక్కడికక్కడే మృతి చెందింది. సంఘటనపై గుత్తి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. బుధవారం గుత్తి సీఐ రామారావు మరియు సిబ్బంది ఉదయం 11:45 గంటలకు గుత్తి టౌన్, లచ్చానపల్లి రోడ్డులో గల రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద నిందితుడిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి మోటార్ సైకిల్ ను, రక్తపు మరకలు గల బట్టలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం శివలింగ అరెస్ట్ చేసి కోర్టు హాజరుపరచగా రిమాండ్ కాదేశించినట్లు గుత్తి పోలీసులు తెలిపారు.నిందితుడిని సకాలంలో అరెస్టు చేయడంలో పాల్గొన్న అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ జగదీష్ ప్రత్యేకంగా అభినందించారు.



రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతితమీమ్ అన్సారియా

శ్రీ సాలగ్రామ వైద్య అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో

# వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణం

## భక్తులను మంత్ర ముగ్ధులను చేసిన పట్టాభిషేక మహోత్సవం..

**తాడిపత్రి (తెలుగోడు) ఏప్రిల్ 1:**

తాడిపత్రి–చుక్కలూరు రహదారి బ్రిడ్జి సమీపంలోని పెన్నా నది పరివాహక ప్రాంతంలో వెలసిన అతి పురాతనమైన శ్రీ సాలగ్రామ వైద్య అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం, అనంతరం శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం భక్తుల నయనానందకరంగా

సాగాయి. ఉదయం ఆలయ అర్చకులు అనిల్ కుమార్ ఆచారి ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవమూర్తులకు ఫలపంచామృతాభిషేకం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, పండ్లు, సుగంధ ద్రవ్యాలతో తయారు చేసిన పంచామృతంతో అభిషేకం చేయడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. అనంతరం స్వామివారికి దివ్యమైన అలంకరణ చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం సందర్భంగా సంప్రదాయబద్ధంగా ఎదురుకోళ్ళ వేడుక నిర్వహించడం విశేషంగా నిలిచింది. పెళ్లి కుమారుడు శ్రీరాముడు, పెళ్లి కుమార్తె సీతాదేవి తరపు వారు ఒకరినొకరు ఆహ్వానించుకునే ఈ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. వేద మంత్రోచ్చారణల మధ్య లోకకళ్యాణం కోసం జరిపే ఈ దివ్య వివాహ వేడుక ఎంతో భక్తి భావంతో నిర్వహించారు. అనంతరం అయోధ్యాధిపతి శ్రీరామచంద్రునికి నిర్వహించే వైభవోపేతమైన పట్టాభిషేక మహోత్సవం అద్భుతంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సాలగ్రామ వైద్య అభయ ఆంజనేయ స్వామికి ఆకుపూజ, పుష్పాలతో విశేషాలంకరణ గావించాగా, స్వామివారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. జై శ్రీరామ్, జై హనుమాన్ అని భక్తుల నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బాలికలు ప్రదర్శించిన కోలాట నృత్యం భక్తులను అలరించింది. శ్రీరామనవమి అనంతరం నిర్వహించిన ఈ సీతారామ కళ్యాణం, పట్టాభిషేక మహోత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించాయి. ఈ మహోత్సవంలో ఉభయందారులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీ సాలగ్రామ వైద్యా అభయ ఆంజనేయ స్వామి



శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం. కళ్యాణోత్సవం అనంతరం శ్రీ సీతారాములు

## అమరావతి ఏకైక రాజధానిగా కేంద్రం స్పష్టీకరణ

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ..

**అమరావతి, ఏప్రిల్ 1:**

అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించడం ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిఫలంగా నిలిచిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇది కేవలం ఒక చట్టపరమైన నిర్ణయం మాత్రమే కాకుండా, ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ.. "నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ -- నా రాజధాని అమరావతి" అనే భావనతో ప్రతి ఆంధ్రుడు గర్వంగా నిలిచే రోజు ఇదని తెలిపారు. అమరావతి నిర్మాణం రైతుల త్యాగాలు, మహిళల కన్నీళ్లు, ప్రజల కలల సమాహారమని పేర్కొంటూ, శాంతియుత పోరాటానికి దక్కిన విజయమిదని స్పష్టం చేశారు. రైతుల దీక్షలు, ఉద్యమాలు, ప్రజల అంకితభావానికి ఇది న్యాయం చేసిన నిర్ణయమన్నారు. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని, ఈ బిల్లు ఆమోదం స్వర్ణాంధ్ర నిర్మాణంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. గత పాలనలో నెలకొన్న అనిశ్చితి, సందిగ్ధతకు ఇది శాశ్వతంగా తెరదించిందన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి స్పష్టమైన దిశ లభించిందని పల్లా గారు పేర్కొన్నారు.

# మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ..

**గుత్తి (తెలుగోడు), ఏప్రిల్ 1:**

గుత్తి పట్టణంలోని మున్సిపల్ ఆఫీసు నందు బుధవారం మునిసిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డులలో ఏ ఒక్క చిన్న సమస్య మీ దృష్టికి వచ్చిన వెంటనే మీరు స్పందించి ఆ సమస్యను పరిష్కరించి విధంగా చేయాలని మునిసిపల్ అధికారులకు తెలియజేశారు మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ మా దృష్టికి ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే మేము స్పందించి పరిష్కరించే విధంగా చేస్తామని తెలియజేశారు 25 వార్డులలో వీధిలైట్లు కావాలని అడగగా తొందరలోనే ఏ సమస్యను కూడా పరిష్కారం చేస్తామని తెలిపారు అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ 25 వార్డులలో కూటమి నాయకులు కార్యకర్త వచ్చినా వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జబ్బర్బియా తో పాటు అధికారులు గుత్తి పట్టణం మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

## టిడిపి సర్పంచులకు సన్మానం

### ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం .

**గుత్తి (తెలుగోడు), ఏప్రిల్ 1:**

గుత్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ సర్పంచ్ లను శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 5 గ్రామాలకు చెందిన సర్పంచులు గ్రామంలో చాలా సేవలందించారు బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని సన్మానించడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో గుంతకల్లు నియోజకవర్గం కూటమి ప్రభుత్వం నుంచి కౌన్సిలర్స్ మరియు సర్పంచులు అలాగే ఎంపిటిసిలు జడ్పిటిసిలను అఖండ మెజారిటీతో గెలిపించుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి ఒక మంచి కానుక ఇవ్వాలని సూచించారు .అనంతరం సర్పంచులు మాట్లాడుతూ మమ్మల్ని సర్పంచ్ గా గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈరోజు మమ్మల్ని గుర్తించే సన్మానించడం చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు జరగబోయే స్థానిక సంస్థ ఎలక్షన్లలో మా వంతు కృషి చేస్తామని కూడా తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు చికెన్ సీనా మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



## బిజీ షెడ్యూల్ వల్లనే డ్రాగన్‌లో టించలేకపోయా

### మళయాళ నటుడు టొవినో థామస్ వెల్లడి

టాలీవుడ్ హీరో ఎన్టీఆర్- కన్నడ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో 'డ్రాగన్' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో ఓ పాత్ర కోసం మలయాళ నటుడు టొవినో థామస్‌ని చిత్ర బృందం ఎంపిక చేయనున్నట్లు ఇటీవల వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. వీటిపై టొవినో స్పందించారు. తన కొత్త సినిమా 'పళ్లిచట్టంబి' ప్రమోషన్స్‌లో భాగంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో క్లారిటీ ఇచ్చారు. మలయాళంలో వేరే సినిమాలు చేస్తుండటంతో..

డేట్స్ సర్దుబాటు కాక 'డ్రాగన్'లో నటించట్లేదని తెలిపారు. ' తెలుగు సినిమాల్లో నటించాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. మలయాళంలో వర్కింగ్ కల్చర్ టాలీవుడ్‌కు భిన్నంగా ఉంటుంది. తక్కువ సమయంలోనే షూటింగ్ పూర్తి చేస్తాం. తెలుగు చిత్రాల షూటింగ్ షెడ్యూల్స్ ఎక్కువ ఉంటాయి. పైగా ఒకేసారి రెండు/మూడు చిత్రాల్లో నటించడం నాకు ఇష్టం ఉండదు. ఒక సినిమా పూర్తయ్యాకే మరో సినిమా చేస్తుంటా. ఒకవేళ నేను టాలీవుడ్‌లో ఓ పెద్ద సినిమాలో నటిస్తే.. నేను అంగీకరించిన మూడు/నాలుగు మలయాళ చిత్రాలపై ప్రభావం పడుతుంది. అందుకే తెలుగు సినిమాల్లో నటించలేకపోతున్నా' అని వివరించారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహించిన 'పళ్లిచట్టంబి' ఏప్రిల్ 10న తెలుగులోనూ విడుదల కానుంది.

## 10న వస్తున్న లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ



తమిళ యువ హీరో ప్రదీప్ రంగనాథన్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. ఈ సినిమాలో టాలీవుడ్ బ్యూటీ కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే సెన్సార్ పనులు పూర్తి చేసుకుని సర్టిఫికెట్ అందుకున్న ఈ చిత్రం, అనేక వాయిదాల తర్వాత ఏప్రిల్ 10న తమిళంతో పాటు తెలుగులోనూ గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా తెలుగులో టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ విషయానికి వస్తే.. ఇది 2040వ సంవత్సరం నేపథ్యంలో సాగే ఒక ఆసక్తికరమైన ఫ్యూచరిస్టిక్ రొమాంటిక్ డ్రామాగా కనిపిస్తోంది. ప్రస్తుత కాలంలోని ఇన్‌స్టంట్ రిలేషన్ షిప్స్‌ను ఇష్టపడని హీరో(ప్రదీప్ రంగనాథన్) హీరోయిన్ (కృతి శెట్టి), పాతకాలం నాటి స్వచ్ఛమైన ప్రేమను కోరుకుంటారు. అయితే వీరి ప్రేమకథకు ఎస్. జే సూర్య ఎలా అడ్డుపడతాడు. ఎస్. జే సూర్య నడుపుతున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అనే సంస్థ ఉద్దేశ్యం ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇందులో ప్రేమ గురించే కాకుండా 2040లో ఏం మార్పులు రాబోతున్నాయి అనే చిన్న చిన్న విషయాలను కూడా చాలా చక్కగా చూపించారు మేకర్స్. యోగి బాబు, సీమన్, గౌరీ కిషన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నఈ చిత్రాన్ని లేడీ సూపర్ స్టార్ నయనతారతో కలిసి ఎస్.ఎస్. లలిత్ కుమార్ నిర్మించారు.

## 3 కోట్ల ఫుట్‌ఫాల్స్‌ను దాటేసిన దురంధర్ -2





రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డుల దిశగా దూసుకుపోతోంది. వసూళ్లలోనే కాకుండా, థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య (ఫుట్‌ఫాల్స్) విషయంలో కూడా ఈ సినిమా బాలీవుడ్‌లో సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం ఇండియాలో 3 కోట్ల ఫుట్‌ఫాల్స్‌ను దాటేసింది. కరోనా తర్వాత ఈ ఘనత సాధించిన ఆరో హిందీ చిత్రంగా 'ధురంధర్ 2' నిలిచింది. గతంలో 'గదర్ 2', 'జవాన్', స్త్రీ 2, ఛావా, 'ధురంధర్' మొదటి భాగం మాత్రమే ఈ మార్కును చేరుకున్నాయి. ప్రస్తుతం హిందీ వెర్షన్లలో అత్యధిక ఫుట్‌ఫాల్స్ సాధించిన చిత్రంగా 'పుష్ప 2' (దాదాపు 4 కోట్లు) కొనసాగుతోంది. అయితే, 'ధురంధర్: ది రివెంజ్' హవా చూస్తుంటే.. ఫుల్ రన్ ముగిసే సమయానికి అన్ని భాషల్లో కలిపి 5 కోట్ల ఫుట్‌ఫాల్స్‌ను సాధించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. ఈ రెండు భాగాలు కలిపి మొత్తం 8 కోట్లకు పైగా టికెట్లు అమ్ముడవడం అనేది భారతీయ సినిమా చరిత్రలో ఒక అసాధారణమైన విజయంగా రికార్డు సృష్టించనుంది. కలెక్షన్ల పరంగా 'ధురంధర్ 2' సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. విడుదలైన 13వ రోజు కూడా ఈ చిత్రం అద్భుతమైన వసూళ్లను సాధించింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా రూ.1400 కోట్ల మార్కును దాటిన తొలి బాలీవుడ్ చిత్రంగా చరిత్ర సృష్టించింది. భారతదేశంలో ఈ సినిమా ఇప్పటివరకు రూ.899 కోట్ల నెట్ వసూళ్లను సాధించగా, బుధవారం మార్నింగ్ షోలతో రూ.900 కోట్ల మైలురాయిని చేరుకుంది. రెండో వీకెండ్‌లో రూ.170 కోట్లు వసూలుచేయడంతో భారతీయ సినిమా చరిత్రలోనే అత్యధిక రెండో వారాంతపు వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది.

## విశ్రాంతి కోసం విదేశాలకు ప్రభాస్



టాలీవుడ్ డార్లింగ్, పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ వరుస షూటింగ్‌ల నుంచి చిన్న విరామం తీసుకున్నారు. ప్రభాస్ తన తదుపరి చిత్రాలపై మరింత జాగ్రత్తగా, పూర్తి ఫోకస్‌తో పని చేస్తున్నారు. ప్రస్తుతం చేతినిండా ప్రాజెక్టులతో బిజీగా ఉన్న డార్లింగ్, కొద్ది రోజులు విశ్రాంతి అవ్వడానికి వెకేషన్‌కు రెడీ అయ్యారు. నిర్విరామంగా షూటింగ్స్‌లో పాల్గొంటున్న ఈ పాన్ ఇండియా స్టార్, వేసవి సెలవుల కోసం ఇటలీకి బయలుదేరారు. తాజాగా బేగంపేట విమానాశ్రయం నుంచి ఆయన ఇటలీకి పయనమయ్యారు. అక్కడ కొద్ది రోజులు ప్రశాంతంగా గడిపిన తర్వాత మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. విరామం తర్వాత ఆయన నేరుగా సెట్స్‌లోకి అడుగుపెట్టనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో బాక్సాఫీస్‌ను షేక్ చేసే రేంజ్‌లో ఉన్న సినిమాలు ఉన్నాయి. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫౌజీ అందులో ఒకటి. ఈ పీరియడ్ యాక్షన్ డ్రామాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ఏడాది చివర్లో ఈ సినిమా విడుదలయ్యే అవకాశం ఉందని సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్న చిత్రం స్పిరిట్. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కల్కి సీక్వెల్ షూటింగ్ ప్రారంభమైనప్పటికీ, ప్రభాస్ వెకేషన్ నుంచి రాగానే కీలక షెడ్యూల్స్ ప్రారంభం కానున్నాయని టాక్. బాక్సాఫీస్ వద్ద 'రాజా సాబ్' ఫలితం ప్రభాస్ అభిమానులను కొంత నిరాశపరిచినప్పటికీ, రాబోయే సినిమాల లైనప్ చూస్తుంటే డార్లింగ్ మళ్లీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

## మళయాళ దర్శకుడు రంజిత్ అరెస్టు



ప్రముఖ మలయాళ దర్శకుడు రంజిత్ బాలకృష్ణన్‌ను లైంగిక వేధింపుల ఆరోపణలపై కొచ్చి పోలీసులు అరెస్ట్ చేశారు. ఒక యువ నటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎర్నాకుళం సెంట్రల్ పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఒక సినిమా సెట్‌లో రంజిత్ తనతో అనుచితంగా ప్రవర్తించారని ఇటీవల ఓ నటి ఫిర్యాదు చేసింది. ఈ ఆరోపణల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ప్రాథమిక విచారణ కోసం కొచ్చికి తరలించారు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించడానికి ముందు, చిత్ర యూనిట్‌లోని అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేశారు. కమిటీ సభ్యులు దానిని పరిశీలించి, అది తీవ్రమైన అంశంగా గుర్తించడంతో తదుపరి చర్యల కోసం కేసును కేరళ పోలీసులకు బదిలీ చేశారు. హేమ కమిటీ నివేదిక వెలువడిన తర్వాత మలయాళ సినీరంగంలో బయటపడుతున్న వరుస వేధింపుల కేసుల్లో ఇది మరొకటి కావడం గమనార్హం. గతంలోనూ రంజిత్‌పై ఇలాంటి ఆరోపణలు వచ్చాయి. 2024లో బెంగాలీ నటి చేసిన వేధింపుల ఆరోపణల వల్ల ఆయన తన కేరళ చలనచిత్ర అకాడమీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అప్పట్లో ఆ ఆరోపణలను రంజిత్ తోసిపుచ్చినప్పటికీ, తాజాగా మరో నటి ఫిర్యాదు చేయడంతో ఆయన చుట్టూ ఉచ్చు బిగిసినట్లయింది.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Guntur... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.